

కె.వి.ఎస్.ఎమ్. రఘునాథ్
ఆశీస్సులతో


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

సంపుటి : 08 సంచిక : 107 వైఎస్ఆర్/కడప గురువారం 04 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 107 YSR/KADAPA Thursday,04 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


**తరణం శుభమస్తు**
**గురువారం** జనవరి 04 2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం – హేమంత ఋతువుమార్గశిర మాసం – బహళ పక్షంతిథి:అష్టమి సా6.23 వరకువారం:గురువారం (బృహస్పతివాసరే)నక్షత్రం:హస్త మ2.48 వరకు యోగం:అతిగండ తె4.35 వరకు కరణం:కౌలువ సా6.23 వరకువర్జ్యం:రా11.27 – 1.11 దుర్ముహూర్తము:ఉ10.15 – 10.59 మ2.39 – 3.23 అమృతకాలం:ఉ8.16 – 10.01 రాహుకాలం: మ1.30 – య3.00 యమగండ/ కేతుకాలం ఉ6.00 – 7.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

## కరోనా అలర్ట్.. భారీగా పెరిగిన పాజిటివ్ కేసులు




ఢిల్లీ: జనవరి 03 (తరణం బ్యూరో)దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కరోనా సబ్ వేరియంట్ జేఎన్–1 పాజిటివ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య 600 మార్క్‌ను దాటింది. ఈ నేపథ్యంలో ప్రజలను వైద్యశాఖ మరోసారి హెచ్చరించింది. తాజాగా వైద్యారోగ్యశాఖ తాజాగా విడుదల చేసిన బులిటెన్ ప్రకారం.. దేశంలో గడిచిన 24 గంటల్లో దేశంలో 602 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో కోవిడ్ కారణంగా ఐదుగురు మృతిచెందారు. ప్రస్తుతం దేశంలో 4,440 యాక్టివ్ కేసులు ఉన్నాయని పేర్కొంది. ఇక, పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా.. దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్–1 కేసులు మంగళవారం నాటికి 312 బయటపడ్డాయి. ఇందులో 47 శాతం కేసులు కేరళలో నమోదయ్యాయని ప్రభుత్వ ఆరోగ్య విభాగం ఇన్సాకాగ్ పేర్కొంది. మొత్తం పది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ వేరియంట్ వ్యాప్తిని గుర్తించినట్టు స్పష్టం చేసింది. కేరళలో 147, గోవాలో 51, గుజరాత్‌లో 34, మహారాష్ట్రలో 26, తమిళనాడులో 22, ఢిల్లీలో 16, కర్ణాటకలో 8, రాజస్థాన్‌లో 5, తెలంగాణలో 2, ఒడిశాలో ఒక కేసు ఈ వేరియంట్‌కు సంబంధించినవిగా గుర్తించారు

# రాష్ట్రాలతోనే దేశాభివృద్ధి

### తమిళనాడులో ప్రధాని మోదీ పునరుద్ఘాటన

తిరుచిరాపల్లి/లక్షద్వీప్: జనవరి 03 (తరణం బ్యూరో)రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం అనేది కేంద్ర ప్రభుత్వం విశ్వసించే విధానమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారురాష్ట్రాల అభివృద్ధి దేశాభివృద్ధిని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఆయన మంగళవారం తమిళనాడులో పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పౌర విమానయానం, ఓడ రేవులు, రైల్వే, హైవేలు, పెట్రోలియం, సహాయ వాయువు, అణు శక్తి, ఉన్నత విద్యకు సంబంధించిన రూ.20,140 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. వాటిని జాతికి అంకితం ఇచ్చారు. మరికొన్ని కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. తొలుత భారతీదాసన్ విశ్వవిద్యాలయం 38వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం తిరుచిరాపల్లి అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతన టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఏడాది కాలంలో 40 మందికిపైగా కేంద్ర మంత్రులు తమిళనాడులో 400సార్లు పర్యటించారని చెప్పారు. తమిళనాడు అభివృద్ధితో ఇండియా అభివృద్ధి సాధిస్తుందన్నారు. దేశ విదేశాలతో బహుళ అనుసంధానం అభివృద్ధికి కీలక మార్గమని అన్నారు. దీనివల్ల కీలక రంగాల్లో పెట్టుబడులు, తద్వారా వ్యాపారం, వాణిజ్యం పెరుగుతాయని, ప్రజల జీవనం సులభతరం అవుతుందన్నారు. దేశాభివృద్ధిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి యువతకు ఇది మంచి సమయమని చెప్పారు. ఈ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. లక్షద్వీప్‌లో మోదీ..రూ1.1,50 కోట్లకుపైగా విలువైన



పలు జాతీయ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడానికి ప్రధాని మోదీ మంగళవారం లక్షద్వీప్‌కు చేరుకున్నారు. అగత్తీ ఎయిర్‌పోర్టు వద్ద బహిరంగ సభలో ప్రసంగించారు. లక్షద్వీప్‌లో గత పదేళ్లలో ఎన్నో ప్రాజెక్టులను అమల్లోకి తీసుకొచ్చామని చెప్పారు. ఇక్కడి ద్వీపాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు.

# దత్త తండ్రి.. దత్త పుత్రుడు.. ఏకిపారేసిన సీఎం జగన్



కాకినాడ: జనవరి 03 (తరణం బ్యూరో)చంద్రబాబు హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే లంచం ఇస్తే తప్ప పని జరిగేది కాదని.. జన్మభూమి కమిటీల ద్వారా అర్హులను నిర్ణయించేవారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు, పవన్ కలిసి 2014లో ఎన్నో హామీలు ఇచ్చారు పేదవారికి 3 సెంట్ల భూమి ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క సెంటు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పశ్నిస్తానన్న దత్త పుత్రుడు కనీసం లేఖ కూడా రాయలేదన్నారు. చంద్రబాబు అవినీతిపై దత్తపుత్రుడు ఎందుకు మాట్లాడరు. చంద్రబాబు అవినీతిలో పవన్ కూడా పార్ట్‌నరే. చంద్రబాబు అవినీతిపై ఈనాడు, ఆంధ్రజ్యోతి ఏమీ రాయవు. చంద్రబాబు అవినీతిని ఈటీవీ, ఏబీఎన్, టీవీ5 చూపించవు. అవినీతికి పాల్పడిన చంద్రబాబును జైలుకెళ్లి దత్తపుత్రుడు పరామర్శించాడు. ఇళ్ల నిర్మాణాన్ని ఆపాలనే దత్తపుత్రుడి దిక్కుమాలిన ఆలోచన. చంద్రబాబు అవినీతిలో పార్ట్‌నర్ కాబట్టే దత్తపుత్రుడు ప్రశ్నించడు" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు.'రాబోయే రోజుల్లో కుట్రలకు తెరతీస్తారు. రాబోయే రోజుల్లో పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారు. మీరందరూ అప్రమత్తంగా ఉండాలి. మీ బిడ్డకు వాళ్ల మాదిరి అబద్ధాలు చెప్పడం రాదు. మీ బిడ్డ నమ్ముకున్నది పైన దేవుడు, ఇక్కడ ప్రజలనే. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారు' అంటూ సీఎం జగన్ మండిపడ్డారు.

## మూడోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా



ఢిల్లీ: జనవరి 03 (తరణం బ్యూరో)ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆదేశాలను ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ముచ్చటగా మూడోసారి బేఖాతరు చేశారు. ఈరోజు ఈడీ విచారణకు కేజ్రీవాల్ హాజరుకావడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. ఈడీ జారీ చేసిన సమన్లు చట్టవిరుద్ధమని పేర్కొంది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే కేంద్రం ఏకైక లక్ష్యమని ఆప్ ఆరోపించింది. విచారణకు గౌర్హజరుపై ఈడీకి కేజ్రీవాల్ లేఖ కూడా రాసినట్లు ఆప్ వర్గాలు తెలిపాయి.'ఈడి విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా. కానీ ఈడీ నోటీసులు అక్రమం. ఈడీ నన్ను అరెస్టు చేయాలని భావిస్తుంది. నా ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. రాజకీయ కారణాలతోనే ఈడీ ఈ చర్యకు దిగుతోంది.' అని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో నవంబర్ 2, డిసెంబరు 21న విచారణకు హాజరుకావాలని ఈడీ సమన్లు జారీ చేసింది. కానీ ఈ విచారణలకు ఆయన హాజరు కాలేదు. రెండు నోటీసుల తర్వాత కూడా ఈడీ మరోమారు నోటీసులు జారీ చేసింది. నేడు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ కేజ్రీవాల్ వెళ్లడం లేదని ఆప్ తెలిపింది. ఈడీ సమన్లపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆప్ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ తెలిపారు.

# జపాన్‌లో 62కు చేరిన మృతుల సంఖ్య

### . పొంచి ఉన్న మరో ఉపద్రవం

టోక్యో: జనవరి 03 (తరణం బ్యూరో)జపాన్‌లో భూకంపం ధాటికి మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 62 మంది మృతులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలిపారు. జపాన్‌లో జనవరి 1న రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపానికి ఇషికావా ప్రిఫెక్చర్ అతలాకుతలమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా నోటో ద్వీపకల్పం తీవ్రంగా ప్రభావితమైంది. వేలాది భవనాలు కుప్పకూలాయి. మరికొన్ని ఇళ్లు మంటల్లో దగ్ధమయ్యాయి. ఈ ఘటనల్లో 62 మంది మృతి చెందడంతోపాటు మరో 300 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 20 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. దాదాపు 32 వేల మంది నిరాశ్రయులుగా మారారని.. వారంతా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. తీర ప్రాంతంలోని సుజు పట్టణంలో దాదాపు 90 శాతం ఇళ్లు ధ్వంసమైనట్లు మేయర్ మషరో ఇజుమియా తెలిపారు. ఇప్పటికీ చాలా మంది సాయం కోసం వేచిచూస్తున్నారని స్వయంగా జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదా బుధవారం తెలిపారు. వారందరినీ ఆదుకునేందుకు తగిన చర్యలు



తీసుకుంటున్నామన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహా స్థానిక యంత్రాంగాలన్నీ క్షేత్రస్థాయిలో ముమ్మరంగా సహాయక కార్యక్రమాల్లో నిమగ్నమైనట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమన్నారు. మరోవైపు, జపాన్‌లో బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది

## ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం.. అరగంట వ్యవధిలో రెండుసార్లు

కాబూల్: జనవరి 03 (తరణం బ్యూరో)ఆఫ్ఘనిస్తాన్‌లో బుధవారం 30 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించాయి. మొదట ఫైజాబాద్ సమీపంలో రాత్రి 12:28 గంటలకు భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4 నమోదైంది. మళ్లీ రాత్రి 12:55 గంటలకు మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. ఈసారి ఫైజాబాద్‌కు తూర్పున 126 కిలోమీటర్ల దూరంలో భూకంపం కనిపించింది. రిక్టర్ స్కేలుపై 4.8 తీవ్రత ఉన్నట్లు సమాచారం. ఈ విపత్తులో ఆస్తి, ప్రాణ నష్టాలకు సంబంధించి ప్రస్తుతానికి ఎలాంటి సమాచారం లేదు. ఆఫ్ఘనిస్తాన్‌లో ఇటీవల డిసెంబర్ 12, 2023నే భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.2 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. అంతకు ముందు గత ఏడాది అక్టోబర్‌లో పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 6.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రమాదంలో బలమైన ప్రకంపనల కారణంగా డజన్ల కొద్దీ ప్రజలు మరణించారు. ఆఫ్ఘనిస్థాన్‌లో గత రెండు దశాబ్దాలలో సంభవించిన అత్యంత ఘోరమైన భూకంపాలలో సుమారు 2,000 మంది మరణించారు.

# డ్రైవర్ల ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు.

### . కేంద్రంపై మండిపడ్డ రాహుల్

ఢిల్లీ: జనవరి 03 (తరణం బ్యూరో)'హిట్ అండ్ రన్' కేసుల్లో కఠిన శిక్ష నిబంధనను వ్యతిరేకిస్తూ ట్రక్కు డ్రైవర్లు దేశవ్యాప్త ఆందోళన చేపట్టారు. తాజాగా వీరికి మద్దతు ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ వెల్లడించిందిఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ చర్యలపై కాంగ్రెస్ అగ్రనేతలు తీవ్రంగా మండిపడ్డారు. మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులను నిలిపివేసిన ప్రభుత్వం.. పేదలపై జరిమానా విధించేందుకు సిద్ధమైందని దుయ్యబట్టారు. ఈ చట్టం దుర్వినియోగమైతే దోపిడీదారు నెట్‌వర్క్, వ్యవస్థీకృత అవినీతికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులను నిలిపివేస్తూ పేదలపై జరిమానా విధించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. పరిమిత సంపాదనతో కష్టపడి పనిచేసే వారికి కఠిన శిక్షలు విధించడం వారి జీవితాలపై చెడు ప్రభావం చూపిస్తుందన్నారు. కేవలం ప్రచారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక వ్యూహాలు రచిస్తోందని.. ప్రజలకు చేస్తుందేమీ లేదని విమర్శించారు. ప్రభావిత వర్గాలతో సంప్రదింపులు జరపకుండా, ప్రతిపక్షాలతో చర్చించకుండా చట్టాలను రూపొందించడం ప్రజాస్వామ్యంపై నిరంతరం దాడి చేయడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 150 ఎంపీలు సస్పెన్షన్‌కు గురైన సమయంలో



ఈ చట్టాన్ని రూపొందించారని.. దీని వల్ల తీవ్ర పర్యవసానాలు ఉండొచ్చన్నారు. ఇదిలాఉంటే, భారత శిక్షాస్మృతి) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం త్వరలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఇందులో నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్‌కు సంబంధించి 'హిట్ అండ్ రన్' కేసుల్లో కఠిన శిక్ష, భారీ జరిమానా పొందుపరిచారు. దీనిపైనే ట్రక్కు డ్రైవర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# పెన్షన్ పెంపు హర్షనీయం

**- ఎమ్మెల్యే మేడా**

**-అటహాసంగా 3000 పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం**

**-మళ్లీ ఆశీర్వదించండి**




ఒంటిమిట్ట జనవరి 03 తరుణం విలేఖరి రాజంపేట నియోజకవర్గ ప్రజలు కొత్త సంవత్సరంలో ఆనందంగా సుఖశాంతులతో ఉండాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి అన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పెన్షన్ల దారులతో సమావేశం నిర్వహించారు ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన నవరత్నాలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఎన్నికలలో 3000 రూపాయలు పింఛను ఇస్తామని చెప్పి అమలు చేయడం జరిగిందన్నారు ఎంతోమంది లబ్ధిదారులకు ఆసరాగా నిలవడం జరిగిందన్నారు అలాగే రాజంపేట నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని మళ్లీ ఆశీర్వదించాలని తప్పు ఒప్పులు ఏవైనా జరిగి ఉంటే క్షమించాలని ఆయన అన్నారు తప్పకుండా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేశానన్నారు మంచి ఎమ్మెల్యేను ఎన్నుకోవడం వలన రాజంపేట మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు రానున్న రోజులలో మరింతగా సేవ చేసేందుకు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలాధ్యక్షులు జనార్దన్ రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటీ వేణుగోపాల్ రెడ్డి , మండల కన్వీనర్లు సర్పంచ్లు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక.



మదనపల్లె జనవరి 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మదనపల్లె మండల సమావేశంలో మండల ఎస్ టి యు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల మధుసూదన, రాష్ట్ర కార్యదర్శి ఆర్ వి రమణ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలలో మండల అధ్యక్షులుగా చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులుగా చలపతి, ప్రధాన కార్యదర్శిగా గోపాల్ నాయక్, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ టి యు నాయకులు గిరిధర్ నాయక్, నరసింహులు, చలపతి, ఉదయ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గంటా నరహరి




ఒంటిమిట్ట జనవరి 03 తరుణం విలేఖరి ఒంటిమిట్ట మండలం పెన్నాపేరూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి విజయమ్మ మనవరాల్లు కొద్దిరోజుల క్రితం తల్లి తండ్రిని ఒకేసారి కోల్పోయినారు. ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, చిన్నారుల అవస్థలను పరిశీలించి సమాచారమును రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు గంటా నరహరి కి తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి చిన్నారులు ఇద్దరికి చెరొక లక్ష రూపాయల చొప్పున వెంటనే ఫిక్సడ్ డిపాజిట్ చేశారు. వాటిని మనం బుధవారం పెన్నాపేరూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి విజయమ్మ మనవరాలుకు వారి నివాసంలో ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు అందజేశారు. బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ గంటా నరహరి చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయారని, తాను ఎలాంటి అవస్థలు పడ్డాడో, ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొన్నాడో తనకు తెలుసని అన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకొని చిన్నారుల భవిష్యత్తుకు ఊరటగా, చిన్నారుల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఒక్కొక్క చిన్నారికి లక్ష రూపాయలు చొప్పున ఫిక్సడ్ డిపాజిట్ చేశారని అన్నారు. ఎవరూ బాల్యంలో తనలాగా ఇబ్బందులు పడకూడదని తమ వంతు సాయంగా చిన్నారులకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నాపేరూరు గ్రామ సర్పంచ్ లక్ష్మి నరసయ్య, రవిశంకర్, చిన్నారి, టిడిపి నేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాలోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే

**-చెమ్ముమియ్యాపేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.మేరీ**

**-పి డి ఎస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్.**




కడప, చిన్న చౌక్, జనవరి -03-(తరణం విలేఖరి)-మహిళా లోకానికి ఆదర్శమైన సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు పి డి ఎస్ యు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో తొలి మహిళాఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని చెమ్ముమియ్యాపేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.మేరీ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ పేర్కొన్నారు.కడపనగరంలోని చెమ్ముమియ్యాపేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో 193వ జయంతి. సంధర్భంగా పూలమాలలువేసి ఘననివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మేరీ, పి డి ఎస్ యు జిల్లాకార్యదర్శి శ్రీనాథ్ యాదవ్ లు మాట్లాడుతూ.. పూలే దంపతులు కోరుకున్నట్లుగా అందరికీవిద్య అందాలంటే మనమందరం కలిసికట్టుగా గొంతుఎత్తాల్సిన అవసరం ఎంతగానో ఉందనితెలిపారు.విద్యార్థినిలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని, దేశంలో మొదటిసారిగా విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుచేసి ఉపాధ్యాయురాలుగా బోధన కొనసాగించడంతో పాటు స్త్రీల హక్కులకోసం పోరాటం చేసిన ఆదర్శమహిళ పూలేఅని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నగరఅధ్యక్షుడు గణేష్,ఉపాధ్యాయులు సువార్తమ్మ,సోఫియా,పద్మావతి,శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి.

**రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్.**




మదనపల్లె జనవరి 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్నిరాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, ఆమె సేవలను స్మరించు కొన్నారు. అలాగే కేక్ కట్ చేసి సభ్యులందరికి పంచి పెట్టారు. ఈ సందర్బంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సమాజానికి ఆదర్శంగా నిలవడం తో పాటు భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా వన్నె తెచ్చారని కొనియాడారు. మొట్ట మొదట దేశంలోని మహిళా ఉపాధ్యాయులకు దాదాపు 54 పాఠశాలలు తన జీవిత కాలంలో స్థాపించి, దేశంలోనే మహిళా లోకానికి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. అప్పట్లో వితంతువులకు గుండు గీయించే వారని, క్షురకులు చేత విప్లవం తీసుకొచ్చి వితంతువులకు గుండు గియ్యమని పించారని గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే మరణిస్తే, తన భర్త చితి కి తానే దహన సంస్కారాలు చేశారని, ఇంతటి మహనియురాలి ఆశయాలను స్ఫూర్తి గా తీసుకుని ఆదర్శవంతమైన జీవితం గడపాలని పిలుపు నిచ్చారు. స్త్రీలకు విద్యను నిసిద్ధం చేసిన ఆ రోజుల్లో భర్త సహకారంతో విద్య నేర్చిన సావిత్రీబాయి 1848లో భారతదేశంలో తొలి బాలికా పాఠశాలను ప్రారంభించి, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయినిగా ఆవిర్భవించారని వివరించారు. స్త్రీలకు చదువు చెప్పటానికి సాంప్రదాయ వాదుల నుండి ఆమె అనేక అవమానాలను, వేధింపులను ఎదుర్కొన్నారని, 1852 నాటికి 50కి పైగా పాఠశాలలు ఏర్పాటు చేసిన సావిత్రీబాయిపూలే ద%శీ%పతులు, బ్రిటిష్ పాలనలో హంటర్ కమిషన్ పై ఒత్తిడి తెచ్చి మాస్ ఎడ్యుకేషన్ సిస్టమ్ సాధించి, అందరికీ విద్య ను అందుబాటులోకి తెచ్చారన్నారు. నేడు స్త్రీలు చదువుకొని, స్వేచ్ఛగా జీవిస్తూ, ప్రగతి పదంలో పయనిస్తున్నా రంటే అది సావిత్రీబాయి పూలే ద%శీ%పతుల చలువేనన్నారు.అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు వైవీ శేఖర్ నాయుడు, సి. రామ లింగయ్య, కొత్తూరి చిన్న రెడ్డెప్ప, గురు మూర్తి, అమానుల్లా, కరమత్ బాషా, నారాయణ స్వామి, పోతబోలు వెంకటరమణ, రామకృష్ణ, రఫీ, బాల సుబ్రమణ్యం, వెంకటేష్, శ్రీనివాసులు, వెంకట రమణ, గంగులప్ప తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ నేతలు.



మదనపల్లె జనవరి 3, (బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సాంఘిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని 193 వ వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ నేతలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్బంగా ఆమె ఆశయాలను కొన సాగిస్తామని వాల్మీకి సంఘం మహిళలు ప్రమాణం చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమం లో వాల్మీకి సంఘం అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ అప్పటి సనాతన ధర్మం, సంప్రదాయాలు, కట్టు బాట్లు, పద్ధతులు మధ్య మహిళా లోకం వివక్షను చూసి చలించిన సావిత్రిబాయి పూలే విద్యతోనే మహిళా అభ్యుదయం సాధ్యమని, తాను విద్య నేర్చుకుని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మారి మహిళ పక్ష నా నిలబడి మహిళా సంఘసంస్కర్తగా మహిళాభ్యుదయానికి కృషి చేశారని వివరించారు. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మహిళా అధ్యక్షురాలు అరవ నిర్మలమ్మ, వలసల అరుణ, డి నాగవేణి, జి మధుర, ఎం కుమారి, వి సుజాత, బి శివమ్మ, ఆర్ నాగమణి, వి శంకరమ్మ, ఉపాధ్యక్షుడు సద్దల జయసింహ, మదనపల్లి టౌన్ అధ్యక్షుడు మంజునాథ్, శ్రీనివాసులు, పారుపట్ల నరసింహులు లు పాల్గొన్నారు.

# యానాదిశెట్టి లేనిలోటు తీరనిది

**కావలిలో జరిగిన గ్రంధి యానాదిశెట్టి సంతాపసభలో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ**



నెల్లూరు జనవరి 3(తరణం బ్యూరో )కావలి అంటే యానాదిశెట్టి... యానాదిశెట్టి అంటే కావలిగా అంకితభావంతో కావలి అభివృద్ధికి కృషి చేసిన దివంగత కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, టీడీపీ పట్టణాధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టి సేవలు మరువలేనివని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా కావలిలోని బృందావనం కాలనీలో జరిగిన గ్రంధి యానాదిశెట్టి సంతాపసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యానాదిశెట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. ఆయన కుటుంబసభ్యులకు నారాయణ ధైర్యం చెప్పారు. ఏ అవసరమైన తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ...ప్రజాభిమానం చూరగొన్న గ్రంధి యానాదిశెట్టి కావలి మున్సిపాలిటీకి రెండు సార్లు వైస్‌చైర్మన్, ఒక సారి చైర్మన్‌గా పని చేశారని, అదేవిధంగా ఓ సారి ఏఎంసీ చైర్మన్‌గా కూడా విధులు నిర్వహించి ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కావలిని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వహయాంలో అత్యధికంగా జన్మభూమి వర్క్స్ చేసిన వ్యక్తిగా యానాదిశెట్టి నిలిచి నారా చంద్రబాబునాయుడు ద్వారా ప్రసంశలు అందుకున్నారన్నారు. కావలి అంటే యానాదిశెట్టి... యానాదిశెట్టి అంటే కావలిగా ప్రజాభిమానం పొందారని తెలిపారు. అనంతరం ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ అలేఖ్య మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పని చేశారన్నారు. ఆ సమయంలో తాను మున్సిపల్ శాఖమంత్రిగా ఉండడంతో కావలిని అభివృద్ధి చేయాలని పదేపదే అడిగి నిధులు మంజూరు చేయించుకుని కావలిని అగ్రస్థానంలో నిలిపారన్నారు. యానాదిశెట్టి ఆశయసాధన కోసం కృషి చేస్తామని నారాయణ తెలియజేశారు.

# పోర్డ్ సంస్థ అధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు.





మదనపల్లె జనవరి 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పోర్డ్ సంస్థ అధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక బాపూజీ మునిసిపల్ హైస్కూల్లో పోర్డ్ సంస్థ అధ్వర్యంలో జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో సంస్థ మండల కోఆర్డినేటర్ రాధా రాణి మాట్లాడుతూ భారత దేశంలో బాలికా విద్య కోసం, మరియు పునః వివాహాలను ప్రోత్స హించడం కొసం అనేక రకాల పోరాటాలు, ఉద్యమాలు చేసి బాలికల విద్య సాధించి భారత దేశ మొదట మహిళా ఉపాధ్యాయురాలు గా చరిత్ర కెక్కారని తెలిపారు. ప్రధానో పాధ్యాయులు రఘు మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే అప్పట్లో బాలికల కు ప్రత్యేక స్కూల్ ను స్థాపించి అనేకరకాల యిబ్బందులు ఎదుర్కొంటు బాలికలకు విద్యను బోధించారని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం సకల సౌకర్యాలు అందుబాటులో ఉండే అవకాశం కల్పించారని కావున ప్రతి బాలిక సావిత్రి భాయి పులే ని ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకోనీ పాఠశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పోర్డు సిబ్బంది అల్తాఫ్ బాషా, లక్ష్మీదేవి లు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ...

### కలెక్టర్ హరి నారాయణన్





నెల్లూరు జనవరి 3(తరణం బ్యూరో )నెల్లూరు జిల్లాలో మొత్తం 3,19,952 మంది వైఎస్ఆర్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు ప్రతి నెలా 95.98 కోట్ల రూపాయలు పెన్షన్ క్రింద ఆర్ధిక సహాయాన్ని అందచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ. 3 వేలు అందించే కార్యక్రమాన్ని బుధవారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారభించారు. ఈ సంధర్భంగా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పెన్షన్ పెంపు కానుక పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, డీఆర్డీఏ పిడి సాంబశివా రెడ్డి, పెన్షన్ మంజూరైన లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, వైఎస్ఆర్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు 3 వేల రూపాయల పింఛన్ ను అందచేశారు.జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకం క్రింద పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగా ముఖ్యమైన కార్యక్రమం వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక అని అన్నారు. ఎలాంటి ఆసరా లేని పెద్ద వయస్సు కలిగిన వృద్దులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఆరోగ్య పరిస్థితి బాగాలేని వారికి తదితరులకు వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక క్రింద ఆర్ధిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందచేయడం జరుగుచున్నదన్నారు. 2019 నుండి ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుతూ 2024 జనవరి 1వ తేదీ నుండి 3 వేల రూపాయలకు పెంచుతూ ఈ రోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాకినాడలో ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపల్, మండలాల్లో సంబంధిత శాసన సభ్యులను భాగస్వాములను చేసి పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక లబ్దిదారులందరికి ఆయా మండలాల్లో నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 8వ తేదీ లోపు పెన్షన్ ను అందచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలుపుకొని మొత్తం 3,19,952 మందికి ప్రతి నెలా 95.98 కోట్ల రూపాయలు పెన్షన్ క్రింద అందచేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందచేయడం జరుగుచున్నదని, పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కృషి చేస్తున్న వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందికి ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. కుటుంబ పెద్దగా అండగా నిలుస్తున్న జగనన్న : పొన్నూరు బుజ్జమ్మ 46 వ వార్డు, కాపు వీధి, నెల్లూరు నగరం.(పెన్షన్ లబ్దిదారులు) నా భర్త చనిపోవడంతో నేను వితంతు పెన్షన్ పొందుతున్నాను. నేను గత 5 సంవత్సరాల నుండి పింఛన్ తీసుకుంటున్నాను. వాలంటీర్ ప్రతినెల ఒకటో తారీఖునే మా ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారు. వితంతు పెన్షన్ కింద తనకు అందుతున్న పెన్షన్ నా కుటుంబ పోషణకు ఎంతగానో ఆదుకుంటున్నదన్నారు. ప్రస్తుతం తాను పొందుతున్న రూ. 2,750 పెన్షన్ తనకు తన కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తున్నదని, ఈ పెన్షన్ ను 2024 జనవరి 1 వ తేదీ నుండి రూ.3 వేలు గా పెంచి ఇవ్వడం మాలాంటి ఎన్నో కుటుంబాలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగిస్తుందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుతూ ఈ నెల నుండి 3 వేల రూపాయలు పింఛన్ ను అందచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడివుంటానని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అంగన్వాడీల జీతాలుపెంచకపోతే జగన్ ప్రభుత్వాని దించుతాం

### సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి నరసింగరావు హెచ్చరిక. -కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో ఐసిడిఎస్ కు 5 శాతం నిధులు కేటాయించాలి. -సిపిఎం జిల్లాకార్యదర్శి జి.చంద్రశేఖర్.



కడప చిన్న చౌక్ జనవరి -03-(తరణం విలేఖరి )-సిఐటియు,ఏఐటీయూసీ,ఐఎఫ్ టియుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన బైఠాయింపులో సిపిఎం, సిఐటియు, సిపిఐ, ఏఐటీయూసీ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు. మనోహర్, శ్రీనివాస్ రెడ్డి , నాగ సుబ్బారెడ్డి, వేణుగోపాల్ , చంద్ర, లక్ష్మీదేవి, గంగాదేవి, మంజుల మొదలగువారు మాట్లాడారు.

# పేదలకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ..

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ



నెల్లూరు జనవరి 3(తరణం బ్యూరో )ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, ఆ మేరకు ఆరోగ్య శ్రీ కార్డు పరిమితి 25లక్షలకు పెంచారని స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న జీ.ఎస్.ఆర్ పురపాలక పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 పాయింట్ జీరో కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 పాయింట్ జీరో కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పాల్గొన్నారు.పేదలకు ఆరోగ్య శ్రీ కార్డులు ఆమె చేతులమీదుగా పంపిణీచేశారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.అవసరమైన వారికి అతిధుల చేతులమీదుగా కళ్ళజోళ్ళు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ..విద్య,వైద్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చేందుకు ఆరోగ్యశ్రీ కార్డుల పరిమితిని ఐదు నుండి 25లక్షలకు పెంచారని కొనియాడారు.ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆరోగ్య సురక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి,నాయకులు బోమిడి శ్రీనివాసులు,సురేష్ రెడ్డి,రాఘవ రెడ్డి,బత్తిని విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి..

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ.. మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లు.. ప్రజా ప్రతినిధులు..



నెల్లూరు జనవరి 3(తరణం బ్యూరో )ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ను మూడు వేల రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న జీఎస్సార్ పురపాలక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు.వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో పెంచిన పింఛన్ ను స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరుల చేతులమీదుగా వృద్ధులకు పెంచిన పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ..వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ను మూడు వేల రూపాయలకు పెంచారన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా మూడు వేల రూపాయల పింఛన్ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు.వాలంటరీ వ్యవస్ద ద్వారా ఇంటి ముంగిటకే వచ్చి అవ్వాతాతలకు పింఛను ఇవ్వడం జరుగుతోందన్నారు.అనేక సంక్షేమ పధకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మళ్ళీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ రావాలని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు,నాయకులు బోమిడి శ్రీనివాసులు,సురేష్ రెడ్డి, సాయి, హాషిం,రాఘవ రెడ్డి,బత్తిని విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే మహిళలందరికీ ఆదర్శం.



మదనపల్లె జనవరి 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె స్థానిక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులు బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించు కొని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్బంగా వక్తలు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడినారు. కళాశాలకు చెందిన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ శైలజ సి ఎస్ మరియు ఐక్యూయేసి కో ఆర్డినేటర్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి పర్యవేక్షణ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఆనంద్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం. రాఘవరెడ్డి, డాక్టర్ డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి.



మదనపల్లె జనవరి 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. బుధవారం దేవత నగర్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల యందు సంస్థ అధ్యక్షులు ఎం.పి ఆనందన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 193 జయంతి వేడుకలు జరిగాయి. పిల్లలు మరియు అధ్యాపక బృందం సావిత్రిబాయి పూలే కి ఘన నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలే వేషధారణలో ఉన్న ఐశ్వర్య ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిని, గొప్ప కవి రచయిత్రి సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె అడుగుజాడల్లో ఈతరం బాలికలు, మహిళలు నడయాడాలని ఆకాంక్షించారు. సంస్థ జనరల్ సెక్రెటరీ మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ ఏ కవితా రాణి మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలేను ప్రతి ఆడపిల్ల ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులు సావిత్రిబాయి పూలే గారి పై, వ్యాసరచన పోటీలు, పాటలు, వకృత్వపు పోటీలలో, పాల్గొని బహుమతులు గెలిచారు. ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణ, చిన్నారులు పాల్గొన్నారు.

04.01_Thur-Tharanam 1-8.qxd 1/3/2024 7:45 PM Page 4



# పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి
### టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి

రాజంపేట. జనవరి. 3 (తరణం ప్రతినిధి)పారిశుద్ధ్య కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న మొండి వైఖరి విడనాడి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిడిపి నేత మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం గత తొమ్మిది రోజులుగా పురపాలక కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెలో బుధవారం మేడా విజయ శేఖర్ రెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెబాట పట్టినా రాజంపేట ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, మునిసిపల్ చైర్మన్ లు ఎవరూ కూడా వారిని పరామర్శించిన పాపాన పోలేదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో కార్మికులు, కర్షకులు అణచివేతకు గురవుతున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యమానికి టీడీపీ అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం



పాటుపడుతుందని భరోసా కల్పించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బియ్యము, నిత్యవసర వస్తువులను కార్మికులకు త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# మండల శివారులో అంగన్వాడీ కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు

### రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన అంగన్వాడీలు
### జనసేన నేత అతికారి దినేష్ సంఘీభావం

రాజంపేట. జనవరి. 3 (తరణం ప్రతినిధి) అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు చేపడుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా 23వ రోజు బుధవారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టారు. రాజంపేట, రైల్వే కోడూరు, చిట్వేలిప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీలు కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరుతుంటే మండల శివారు ప్రాంతమైన పాలెం వద్ద పోలీసులు వారిని అడ్డుకొని వాహనాలోంచి దించి వేశారు. దీంతో ఆగ్రహించిన అంగన్వాడీలు రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ అక్కడకు చేరుకుని అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. సుమారు రెండు గంటలసేపు రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలను చివరికి పోలీసులు వదిలివేయడంతో రాయచోటి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, అంగన్వాడి



వర్కర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్.సరోజనమ్మ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గంగాధర్, పట్టణ కార్యదర్శి సికిందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయరాం, పందికాళ్ళ మణి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సెల్వకుమార్, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# అన్నినియోజకవర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లు నిర్మించుకోవాలి....

### కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు జనవరి 3(తరణం బ్యూరో )జిల్లాలో పెండింగ్లో వున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిశీలన ప్రక్రియను పారదర్శకతతో పూర్తి చేసి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఓటరు జాబితా పునశ్చరణ, ఎన్నికల ఇతర సంబంధిత అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..2023 డిశంబరు 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను 2024 జనవరి, 12వ తేదీ నాటికి పారదర్శకంగా పరిశీలన చేసి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్స్ ను పూర్తి స్థాయిలో నియమించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు మరోసారి సూచించారు. ఈవిఎం లపై అవగాహన కార్యక్రమాలను నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం అన్ని నియోజక వర్గాల్లో



నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, టిడిపి ప్రతినిధి భువనేశ్వర ప్రసాద్, బి.ఎస్.పి ప్రతినిధి శ్రీరాం, వై.ఎస్.ఆర్.సి.పి ప్రతినిధి మురళీధర్ రెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీ రాముని స్పర్శిత అక్షింతలు ఊరేగింపు

(అనకాపల్లి.జనవరి03, తరణం ప్రతినిధి)అయోధ్య నుంచి వచ్చిన రామ స్పర్షిత అక్షింతలు నునపర్తి రామాలయానికి చేర్చిన నాటి నుండి ఈరోజు వరకు ఉదయం సాయంత్రం మంత్రోచ్చారణతో పూజ జరిపిస్తూ శ్రీరామ్ జై రామ్ జై జై రామ్ అనే మంత్రాన్ని108 సార్లు జపిస్తూ బుధవారం అక్షింతలను వృద్ధిచేసి గ్రామంలో హనుమాన్ జండాలతో కలశాలను ఊరేగించటం జరిగింది.ప్రతి ఇంటి కి విషయాన్ని తెలియజేయటం,దండోరా వేయించటం వల్ల గ్రామం అంతా పాల్గొన్నారు.ఊరేగింపు అనంతరం అక్షింతలు, రామమందిరం ఫోటో,కరపత్రం అందించడం జరిగింది,అయోధ్య తీర్దక్షేత్ర యొక్క గ్రామ ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేసారు.అలాగే ప్రతీ ఇంటి దగ్గర కూడా జనవరి 22 వ తేదీ వరకూ ఉదయం సాయంత్రం కూడా పూజ చేసి రామనామం చెప్పాలి.22,వ తేదీన ఆ అక్షింతలు ను ప్రతి ఒక్కరూ తలపై వేసుకోవాలి.రామాలయంలో భజనలు చేసి ఎల్ ఇ డి స్క్రీన్ పై అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట వీక్షంచాలి.సాయంత్రం ప్రతీ ఇంటి దగ్గర 5 దీపాలు వెలిగించాలని ధర్మరక్షా సమితి సభ్యులు తెలియజేశారు.సర్పంచ్ చుక్కా అనూరాధ,ఉపసర్పంచ్ యాంగ్ర పైడిరాజు "సమరసతా



సేవా ఫౌండేషన్" యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, రెడ్డి చినబాబు,చీపురుపల్లి దేముడు,బిళ్ళపాటి రాము,కందుల సుబ్రహ్మణ్యం,గెడ్డం శరబయ్య,గ్రామ ,గొంప నర్శిహానాయుడు,రెడ్డి నర్శింగరావు,యాక అప్పలరాజు,పితాని ఈశ్వరరావు,వెన్నెల అప్పలనాయుడు,ఆలయ పూజారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లె మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా సదస్సు.

### సావిత్రిబాయి పూలే 193వ జయంతి.

మదనపల్లె జనవరి 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :భారతదేశ తొలి మహిళా అధ్యాపకురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాజ్ భవన్ ఫంక్షన్ హాల్ ఎన్టీఆర్ సర్కిల్ మదనపల్లి నందు బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా సదస్సు ఏర్పాటు చేసి సావిత్రిబాయి పూలే కి ఘనంగా నివాళులు అ అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పీ నాయకురాలు సంధ్యా రాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ హాజరైయ్యారు. బుధవారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రి బాయి పూలే ని పెళ్లి చేసుకున్న తర్వాత తన పడకగదినే తరగతిగదిగా మార్చుకుని ఆమెకు చదువు నేర్పించి భారత దేశంలో మొట్టమొదట ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది, అనంతరం మహిళలకు ప్రత్యేకంగా ఒక పాఠశాల ఏర్పాటు చేసి చదువు నేర్పించడం జరిగింది. అలాగే దళితులకు కూడా చదువులు చెప్పించి మొదటి దళిత పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత కూడా సావిత్రిబాయి పూలే దంపతులదేనన్నారు. సతీసహగమనం నుండి చాలామంది బ్రాహ్మణ ఇతర అన్ని కులాల స్త్రీలను బయటకు తీసుకువచ్చి వారికి ప్రసూతిగృహాలు , ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారికి పురుడు పోసి వారికి



విద్యాబుద్ధులు నేర్పించి ఎన్నో దుస్సాంప్ర దాయాలకు చరమగీతం పాడి వారికి చదువు నేర్పించిన ఘనత ఈ పూలే దంపతులదన్నారు. మహిళలు సావిత్రిబాయి పూలే మరియు బెహెన్ కుమారి మాయావతి బాటలోనే ఒక ధృఢమైన సంకల్పంతో ముందుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతి, రూప, కవిత, సునిత, మంజులమ్మ, వసంతమ్మ, నాయకులు రమణ, బాలాజీ, శీను, అరుణ్, శివ, రఘు, ప్రశాంత్, లక్ష్మీపతి, మహేష్, రెడ్డప్ప, గంగాధర్ ప్రసాద్ పాల్గొన్నారు

# అనుభవంలో వున్న భూమి ఇవ్వాలని దౌర్జన్యం చేయడం తగదు.



సిద్దవటం జనవరి 3(తరణం విలేఖరి) 40 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉన్న భూమి ఇవ్వాలని దౌర్జన్యం చేయడం తగదని యేకుల రామచంద్రా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని మందపల్లి సర్వే నెంబర్ 32,33,34 లోని 1.70 ఎకరాలు భూమిని గత 40 సంవత్సరాల నుంచి పసుపు, అరటి, వరి పంటలు సాగు చేశామన్నారు. ఆయా భూమిలో టేకు చెట్లను కూడా వేశామన్నారు. 23 సంవత్సరాల నుంచి తన భూమికి విద్యుత్ సర్వీస్ నెంబర్ 48 కూడా ఉందని తన తల్లి యేకుల వెంకట సుబ్బమ్మ, తాను ఉమ్మడిగా విద్యుత్ ని వినియోగించుకుంటున్నామన్నారు. అయితే సదరు భూమి తమదని శివునిపల్లి గ్రామానికి చెందిన వారు దాసరి సుబ్బలక్షుమ్మ, దాసరి అనుపుల్లయ్య లు తమపైకి దౌర్జన్యం చేస్తున్నారన్నరన్నారు. తాను సదరు భూమికి సంబంధించి సిద్దవటం కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు సిద్దవటం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేసిన ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి



(అనకాపల్లి.జనవరి03, తరణం ప్రతినిధి)రూరల్ కొత్తూరు పంచాయతీ లో ఎంపీ నిధులు మరియు జిల్లా పరిషత్ నిధులతో పూర్తి అయిన రెండు కాలి నడక వంతెనలు (ఫుట్ఎంపీ నిధులు 25 లక్షల తో పూర్తి అయిన సీసీ డ్రైన్లు ప్రారంభోత్సవ పాత్ బ్రిడ్జిలు) ఒకొక్కటి 17 లక్షలు వ్యయం తో (ఎంపీ నిధులు 10 లక్షలు,జిల్లా పరిషత్ నిధులు 7లక్షలు) మరియు శారదా నగర్ లో ఎంపీ నిధులు 25 లక్షల తో పూర్తి అయిన సీసీ డ్రైన్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు మరియు పెట్టుబడుల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ మరియు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతమ్మ బుధవారం ప్రారంభించారు.

# పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న బత్యాల



రాజంపేట. జనవరి. 3 (తరణం ప్రతినిధి)రాజంపేట మండల పరిధిలోని పోలి అప్పారాజుపేట సమీపంలో బుక్కే కృష్ణ నాయక్ ఫిల్లింగ్ స్టేషన్ హెచ్.పి పెట్రోల్ బంకు నూతన ప్రారంభోత్సవానికి బుక్కే విష్ణువర్ధన్ నాయక్ ఆహ్వానం మేరకు బుధవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల రాయుడు పాల్గొని రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకు యాజమాన్యం బత్యాలను పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని బత్యాల వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంనగర్ నరసింహ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, 5 వార్డ్ అధ్యక్షుడు తేజాల ఆనంద్, తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనమలగుండం విజయ్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ ఆళ్లగడ్డ రామగోవిందరాజు, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య యాదవ్, సి.మహేష్ నాయుడు, జవ్వాజి మోహన్, నాగార్జున, ఆంజనేయులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ఈశ్వరిదేవి సన్నిధిలో ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం

బ్రహ్మంగారి మఠం, జనవరి 03(తరణం విలేఖరి) :రామాయణం ఏ కాలానికైనాసరితూగే మార్గదర్శకమైన గ్రంథమని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు చాపాడు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు.జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి అమ్మవారి మఠం నందు నేటి నుండి ఏడవ తేదీ వరకు నిర్వహించనున్న ఈశ్వరి దేవి ఆరాధన మహోత్సవాల సందర్భంగా అమ్మవారి సన్నిధిలో టీటీడీ ధర్మ ప్రచార పరిషత్, కడప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధార్మిక ప్రసంగాలలో భాగంగా రామాయణం అంశంపై వారు ప్రసంగించారు. వీటితోపాటు ధార్మిక ప్రసంగాలు భజనలు, కుంకుమ పూజ, హరికథ సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు తెలిపారు. శ్రీఈశ్వరి దేవి మఠంకార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలు మఠాధిపతులు శ్రీ వీర శివ కుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

తరణం | వైఎస్ఆర్/కడప | 5 | గురువారం,04, జనవరి 2024

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి, జనవరి 03 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజీవ్ గృహకల్ప (సాయిబాబా గుడి దగ్గర), దీప్తిశ్రీ నగర్ లలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ప్రతి కాలనీకి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఐదు కన్సొలేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని కొమిరిశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం సాయిబాబా, రామస్వామి యాదవులు మాట్లాడుతూ..ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ఈ ముగ్గులు అనేక రకాలు. ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా ధనుర్మాసంలో, ఈ బియ్యపు పిండి తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయి. అలాగే గోమయం వాసన వలన కూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రావు. దీని వలన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మానవులు ఆరోగ్యంగా

ఉండేందుకు అవకాశం కలుగుతుంది. దీనితోపాటు చూడటానికి ఇంటి ముందు అందంగా కన్పిస్తాయి ముగ్గులు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి అని అన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్‌మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి, మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా తాటిచర్ల వరలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, స్థానిక మహిళా నాయకురాళ్లు అనసూయ దేవి, కృష్ణకుమారి, భూదేవి , విజయలక్ష్మి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, జనవరి 03 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి సైబరాబాద్ పోలీసు సిబ్బందితో కలిసి సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ ఆవరణ లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..నూతన సంవత్సర వేడుకల్లో సైబరాబాద్ లిమిట్స్ లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా జి రో యాక్సిడెంట్ డే గా నిలిచిందన్నారు.మానవ వనరులు, ఇతర వనరులను పూర్తి స్థాయిలో ప్రజా సేవకు ఉపయోగించాలన్నారు. ఉద్యోగులు తాము నిర్వర్తిస్తున్న విధుల పట్ల పూర్తి నిబద్ధత, అంకిత భావం కలిగి ఉండాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఎస్‌పి ర్యాంక్ అధికారి వరకు అందరూ తమ విధుల ప్రాముఖ్యతను గుర్తించి శ్రద్ధ, అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ వేడుకల్లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి తో పాటు సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ నారాయణ్ నాయక్, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ శబరీష్, డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాళ్, మాదాపూర్ ఏడీసీపీ నంద్యాల నరసింహ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సిఎస్‌డబ్ల్యు ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో సీనియర్ కార్యకర్తలను గుర్తించాలి తెలంగాణ భవన్లో కల్వకుంట్ల నారాయణ



ఖానాపూర్ జనవరి 3(తరణం బ్యూరో) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అప్పట్లో పాటు పడి ఉద్యమరితిలో పాల్గొన్న సినీ యర్లను గుర్తెర్గక పోవడం వల్లే ఓటమి పాలయ్యా మని తెలంగాణ భవనంలో అదిలాబాద్ పార్లమెంట్ సమావేశం లో ఖానాపూర్ పట్టణ నాయకులు కల్వకుంట్ల నారాయణ అన్నారుబుదవారం జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేశవ రావు, కడియం శ్రీహరి పోచారం,హరీష్ రావు ఐ కే అర్ జోగు రామన్న తో పాటు ఏడు అసెంబ్లీ గెలిచిన ఎమ్మెల్యే లు , ఇన్చార్జి లు ముఖ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొన్న సభలో ఉద్రేకంగా ప్రసంగించారు రానున్న పార్లమెంటు ఎన్నికలలో పాత కార్యకర్తలను గుర్తించి సమావేశాలు నిర్వహించి సమర్తులకు బాధ్యతలను అప్పగించాలని నారాయణా కొరారు దేశంలోనే అత్యంత సంక్షేమ పథకాలు పేదలకు పంపిణీ చేసిన పార్టీ బీ ఆర్ఎస్ ఏ నని అన్నారు ఖానాపూర్ నియోజకవర్గం లో అత్యంత ఉత్కంఠ పోరులో జాన్సన్ నాయక్ స్వల్ప ఓట్లతో ఓటమి చెందమని గుర్తు చేశారు రానున్న రోజుల్లో పార్టీ పటిష్టం కావాలంటే ప్రజల్లో ఉన్న నాయకులకు కార్యకర్తలకు కమిటీలో స్థానం కల్పింప చేసి బాధ్యతలు అప్పగించాలని నారాయణా అన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ రమేష్ రాథోడ్.



ఖానాపూర్ జనవరి 3(తరణం బ్యూరో)నరేంద్ర మోడీ సర్కార్ పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నారని,ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ రమేష్ రాథోడ్ సూచించారు.బుధవారం కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొనీ మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం 80 కోట్ల మంది భారతీయుల ఆహార భద్రత కోసం పీఎం గరిబ్ కళ్యాణ్ అన్న యోజన,రైతు సంక్షేమానికి పీఎం కిషాన్, ఫసల్ భీమా యోజన,పంటల భీమా పథకాలు,మహిళ సాధికారతే లక్ష్యంగా ఉజ్వల పథకం, జన్ధన్ యోజన ,ప్రధాన మంత్రి అవాస్ యోజన,సుకన్య సమృద్ధి యోజన,ముద్ర యోజన, అయుష్మాన్ భారత్ లాంటి పథకాలు ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. దేశంలో రోడ్ల నిర్మాణం చేసి, ప్రపంచ దేశాలకు ధీటుగా భారత దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,బ్యాంక్ మేనేజర్ మధుకర్,ఖానాపూర్ బీజేపీ కన్వీనర్ అంకం మహేందర్,కో.కన్వీనర్ నల్లా రవీందర్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మందపెల్లి రమేష్,బీజేపీ సీనయర్ నాయకులు దాదే మల్లయ్య,అమరవెని రవీందర్ గౌడ్, జక్కుల సతయ్య, కాషావెని. శ్రీనివాస్, తిరుమలయ్య,సకినాల ప్రవీణ్, జాడి గంగాధర్ , ముల్కీ క్రిష్ణ సిద్దునాయక్ వేణుగోపాల చారి,లక్ష్మణ్,దేవరజ్,దిరాజ్, తదితులున్నారు.

# రుద్రారంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న.. కాట శ్రీనివాస్ గౌడ్

పఠాన్ చేరు, జనవరి 03 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం, గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను అందజేశారు. ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, హరిప్రసాద్ రెడ్డి, సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకన్న, వార్డ్ సభ్యులు సందీప్ గౌడ్, లక్ష్మారెడ్డి, గోపాల్, నాయకులు ఆదిత్య రెడ్డి, అచ్యుత రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంపత్, శ్రీను, మల్లేష్, తదితరులూపాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పాల్గొన్న.. చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి 03 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 11, 12, 13 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు మంజుల ప్రమోద్ రెడ్డి, లావణ్య శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి, దాస్ యాదవ్, పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, కొండ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ పార్లమెంటు సమావేశంలో పాల్గొన్న జాన్సన్ సైన్యం



ఖానాపూర్ జనవరి 3(తరణం బ్యూరో)హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆదిలాబాద్ జిల్లా పార్లిమెంట్ స్థాయి సమావేశానికి హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సైన్యం ఖానాపూర్ నియోజకవర్గ అయా మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలురాబోయే పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒక్కటిగా ఉండి గెలుపుకు కృషి చేయాలని కోరారు

# అభయహస్తం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్



ఖానాపూర్ జనవరి4(తరణం బ్యూరో)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గ్యారంటీల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ మహోత్సవంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ 9వ వార్డులో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉదయం 8:00 గంటల నుండి మున్సిపాలిటీ అధికారులు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రతి ఒక్కరు ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని ఈరోజు దరఖాస్తు ఇవ్వనివారు నిరంతర ప్రక్రియగా మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, మెప్మా అంగన్వాడి సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, పోలీసు సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# బాసర శ్రీ సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



నిర్మల్ జనవరి 3(తరణం బ్యూరో)ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని బుదవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ దర్శించుకున్నారు.ఈ సంధర్బంగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలతో, పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు.అమ్మవారి సన్నిధిలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు , కుంకుమార్చన జరిపించి ఆశీర్వదించారు. ఆలయ చరిత్ర,విశిష్టతను గురించి వివరించి, శాలువాతో ఇ వో విజయకుమార్ సత్కరించారు.ఇందులో ఆర్డీఓ కోమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

04.01_Thur-Tharanam 1-8.qxd 1/3/2024 7:45 PM Page 6



# సాగు, త్రాగునీరు అడిగితే సంకెళ్లు వేస్తారా?

### సిఐటియు
### బొజ్జ దశరథ రామిరెడ్డి అక్రమ అరెస్ట్ ఖండించిన కామనురు శ్రీనివాసులురెడ్డి

కమలాపురం, జనవరి 3 (తరణం విలేఖరి)బొజ్జ దశరథ రామ్ రెడ్డిని అక్రమ అరెస్ట్ చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసరెడ్డి అన్నారు.

కమలాపురం జరిగిన విలేకర్లు సమావేశం లో సిఐ టి యు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు రైతు

ఉద్యమ నాయకులు బొజ్జ దశరథరామిరెడ్డి గారిని అక్రమంగా అరెస్టు చేసి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తరలించి అరెస్టు చూపించి కోర్టుకు తరలించడాన్ని సిఐ టి యు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డిపి. సుదర్శన్ రెడ్డి సంయుక్తంగాతీవ్రంగా ఖండిస్తూ బేసరత్తుగా విడుదల చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నంద్యాల జిల్లా ఆత్మకూరు తాలూకా పోలీసులు గత కొన్ని సంవత్సరాల క్రితం సిద్దేశ్వరం అలుగు దగ్గర చేసిన ఆందోళన సందర్భంగా పెట్టినటువంటి కేసులను తిరగ దోడి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కుటుంబ సభ్యులను చెప్పకుండా హుటాహుటిన అక్రమంగా అరెస్టు చేసి ఆత్మకూరుకు తరలించి రిమాండ్ కు పంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాయలసీమ ప్రాంతం నుండి ముఖ్యమంత్రిగా ఆయన జగన్కృష్ణా జలాలను రాయలసీమకు మళ్ళించేందుకు సిద్దేశ్వరం అలుగు నిర్మించి రాయలసీమ నీటి కష్టాలు తీర్చాలని 2016 లో చేపట్టిన ఆందోళన భగ్నం చేసేందుకు నాటి ప్రభుత్వం రైతులు ఆందోళనకు రాకుండా

ఉండేందుకు అడుగడుగునా అవాంతరాలు సృష్టించి, దారి పొడవునా గుంతలు తవ్వినా



లెక్కచేయకుండా వేలాది మంది రైతులు ఉద్యమంలో పాల్గొన్నారు. 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి రాగానే నీపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రాయలసీమలో కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేస్తానని తన తండ్రి ఆశయాలు నెరవేరుస్తారని ఆచరణలో విఫలమయ్యారన్నారు.రాయలసీమ ప్రాంత నీటి సమస్య పైన ఆందోళనలు చేస్తే అరెస్ట్ చేయడము సిగ్గుచేటని బొజ్జ దశరథ రామ్ రెడ్డి పైన బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేసి బే షరతుగా విడుదల చేయాలని చేయాలని డిమాండ్ చేశారు

# వైఎస్అర్ పెన్షన్ కానుకను అందజేసిన ఎమ్మెల్యే



సిద్ధవటం జనవరి 03(తరణం విలేఖరి ) మండలంలోని సిద్ధవటం గ్రామ పంచాయతీలో వైఎస్అర్ పెన్షన్ కానుకను రాజంపేట శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో వృద్దులు,పెన్షన్ దారులు తమ కాలు మీద వాళ్ళు నిలబడాలనే సంకల్పంతో పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నేడు పెన్షన్ పెంపు చేసి పెన్షన్ కానుకగా కాకినాడలో నేడు జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్నారన్నారు. నవ రత్నాలు అంటూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని రాష్ట్రానికి మరోసారి సీఎంగా ఆశీర్వదించి తనను రాజంపేటకు ఎమ్మెల్యేగా చేయాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెట్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ఏకుల రాజేశ్వరీ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దీపం లక్ష్మీ దేవి, జవహర్ బాషా, జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి,కో అప్షన్ సభ్యులు నూర్ బాషా,చంద్రశేఖర్ రెడ్డి, శోభన్ రెడ్డి అవ్వారు జానకి రామయ్య, పి.రవి శేఖర్ రెడ్డి , ప్రతాప్ నాయుడు,మండలంలో ఉన్నటువంటి సర్పంచులు, ఎంపిటిసిలు, వైఎస్అర్సిపి నాయకులు ,కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# పేదల పాలిట ఆపద్బాంధవుడు సీఎం జగన్

### వైయస్సార్ బీమా రూ.లక్ష అందజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

(విశాఖపట్నం.జనవరి03, తరణం ప్రతినిధి)పేదల పాలిట ఆపద్బాంధవుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని దక్షిణం నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు.32వ వార్డు చలువతోటలో వైయస్సార్ బీమా లక్ష రూపాయలను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా ఆ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు,సచివాలయం అల్లిపురం 1 పరిధిలో గల కంచు వరలక్ష్మి బ్రెయిన్ ట్యూమర్ తో ఇటీవల చనిపోయారు.వారికి ఆసరాగా ఎమ్మెల్యే వాసుపల్లి త్వరగా బీమా వచ్చే విధంగా కృషి చేసి నేడు ఆయన చేతుల మీదుగా మృతురాలి కుమారులు కంచు ఓంకార్ దుర్గా మాధవ్, నవీన్ లకు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ పేదలంటే ఎంతో ఇష్టమైన సీఎం జగన్మోహన్ రెడ్డికి వారికి అన్ని విధాల ఆదుకుంటూ పేదల గడపలకు పెద్ద కొడుకుల నిలుస్తున్నారని అన్నారు.అటువంటి మహా నేతను మళ్ళీ అటువంటి మహా నాయకుడిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జోనల్



కమీషనర్-4 శివప్రసాద్, సిటీ సెక్రటరీ ఆదివిష్ణు,సురపతి అప్పన్న,బోణి దేవా,గోవింద్, వైసిపి సీనియర్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# వేమన ప్రతిభ పురస్కార్.

### . ఉత్తమవిద్యార్థి అభినందనసభ
### -ఎ బి వి పి.

కడప, చిన్న చౌక్, జనవరి-03-(తరణం విలేఖరి )-వేమన ప్రతిభాపురస్కార్ ఉత్తమవిద్యార్థి అభినందనసభ కడపనగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా కడప నగర ఎంఆర్ఓ శివరామిరెడ్డి, ముఖ్యవక్తగా రాష్ట్ర సంయుక్తకార్యదర్శి కోడూరు మల్లికార్జున విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో శివరామిరెడ్డి మాట్లాడుతూ తానుకూడా ప్రభుత్వ కళాశాలలో చదువుకొని ఈ స్థాయికి వచ్చానని ప్రతిఒక్కరూ కష్టపడిచదివి ఉత్తమలక్షణాలు అలవర్చుకొని సమాజంలో మంచిపౌరునిగా గుర్తింపుపొంది జీవించాలని విద్యార్థులకు మార్గ నిర్దేశంచేశారు. అలాగే రాష్ట్ర సంయుక్తకార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గత 75 సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతిసంవత్సరం ఉత్తమవిద్యార్థి అభినందసభ పేరుతో ఉత్తమలక్షణాలు మరియు కష్టపడి చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేవిధంగా అభినందనసభ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇంకా మెరుగ్గా ఉండాలని వాళ్లకు జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మార్వో



చేతులమీదుగా ఉత్తమ విద్యార్థులకు జ్ఞాపిక మరియు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నూరిజహాన్, రాష్ట్ర కార్యసమితి సభ్యులు పెంచలయ్య, కార్యకర్తలు చరణ్, పవన్,వంశీ,అశోక్ మరియు వివిధ కళాశాలలనుంచి ఉత్తమవిద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేటీఆర్ ను కలిసిన ఖానాపూర్ ఇంఛార్జి జాన్సన్ నాయక్

ఖానాపూర్ జనవరి 3(తరణం బ్యూరో)తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తెలిపారు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని నియోజకవర్గంలో విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ పటిష్టతకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంటు స్థానం గెలుపు కోసం కృషి చేయాలని కేటీఆర్ జాన్సన్ మాక్ తో చర్చించినట్లు తెలిసింది నియోజకవర్గంలోని 8 మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి తిరిగి ఖానాపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ రావాలని జాన్సన్ నాయక్ కోరారు



# న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచే బాధ్యత న్యాయవాదులదే

### ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణని కుట్టి



అన్నమయ్య జనవరి 3( తరణం బ్యూరో) భారతదేశ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచి దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత న్యాయవాదుల బుజస్కందాలపై ఉంటుందని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. భారత న్యాయవాదుల సంఘం (ఐ ఏ ఎల్) క్యాలెండర్ , డైరీలను బుధవారం రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జి కోర్ట్ హాల్లో ఆయన ఆవిష్కరించారు. ఐఏఎల్ కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ జాయింట్ సెక్రెటరీ ఏం. ఖాదర్ బాషా నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి మాట్లాడుతూ న్యాయవాదులు అందరూ న్యాయవ్యవస్థలో భాగమని ప్రజల హక్కులను కాపాడడంలో న్యాయవాదులు ముందుంటారని రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ తో సహా దేశంలో చాలామంది స్వాతంత్ర సమరయోధులుగా న్యాయవాదులు ఉన్నారని అన్ని క్లిష్ట సమయాలలో న్యాయవాదుల పాత్ర దేశంలో మరిచిపోలేనిదని వారిని స్పూర్తిగా తీసుకొని ప్రస్తుతమున్న న్యాయవాదులు ప్రతి ఒక్కరూ న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ న్యాయవాదులు షరీఫ్, రాజ్ కుమార్ రాజు , ధనుంజయ్ కుమార్, చిన్నయ్య, ఆనంద్ కుమార్, అజంతుల్లా, పి రెడ్డయ్య, టీవీ రమణ, రాజ్ కుమార్, రవిశంకర్, ఆదిరెడ్డి నాయక్, కె.ఈ. రమణ , నిరంజన్ , సయ్యద్ , ఖీజార్ అలీ, జూనియర్ ఆనంద్, ఖుష్బుమా, వరలక్ష్మి, శివమ్మ, మహబూబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# నదిలో జారిపడి మహిళ మృతి



(అనకాపల్లి.జనవరి03, తరణం ప్రతినిధి)మాడుగుల మండలంలోని ముకుందపురం గ్రామం వద్ద తాచేరు నదిలో పొరపాటున ఒక మహిళ జారి పడి మృతి చెందిందని మాడుగుల ఎస్ఐ దామోదర్ నాయుడు తెలిపారు. దీనికి సంబంధించి మండలంలోని ఎంకే వల్లాపురం గ్రామానికి చెందిన మట్ట రాజులమ్మ(72) భర్త కొండబాబు (లేట్) గత నెల 27 నుండి కనిపించడం లేదని రాజులమ్మ కుమారుడు రామనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించగా మంగళవారం ఉదయం ముకుందపురం గ్రామ శివారు తాచేరు నదిలో శవమయి కనిపించిందని ఈ మేరకు కేసు నమోదు చేసి శవ పరీక్ష నిర్వహించి రాజులమ్మ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# అంగన్వాడీలు హక్కులు అడిగితే అరెస్టు లు అన్యాయం

### ..ఏఐటీయూసీ
### రాష్ట్ర నేత కోన లక్ష్మణ




(అనకాపల్లి.జనవరి03, తరణం ప్రతినిధి)రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కనీసవేతనం,అములు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం పిలుపునిచ్చారు దీనితో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్ర నాధ్,ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు తో పాటు అంగన్వాడీ నాయకులు, కార్యకర్తలు రాత్రి నుంచి గృహ నిర్భదం,అక్రమ అరెస్టులుచేశారు,హక్కులు అడిగితే అరెస్టులు చేస్తారా అని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన.లక్ష్మణ ప్రభుత్వాన్ని ఒక్క ప్రకటన లో ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లు చేస్తున్న సమ్మెకు ప్రజలు,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు నుంచి మద్దతు వస్తే ఓర్వలేక చూడలేని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అరెస్టులు చేసి పిరికి పదందా చర్యలు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఈనెల 5వ తేది నుంచి అంగన్వాడీ విధులకు హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు చేయడం దుర్మార్గం అన్నారు.ఎన్ని బెదిరింపులు చేసిన అరెస్టు లు,నిర్భందాలు,కేసులు జైల్ పెట్టిన సమ్మె ఆగదు అని హెచ్చరించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**- తరణం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తులసి రెడ్డి.**



కమలాపురం, వేం పల్లె.జనవరి 3(తరణం విలేఖరి) :తరణం దినపత్రిక క్యాలెండరు న మాజి రాజ్యసభ సభ్యులు, మాజీ, జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డిచేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ తరణం దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని సమస్యలపై స్పందించి వార్తలను ప్రచురిస్తూ అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురావాలని అన్నారు. సమస్యలు ప్రచురించడంలో తరణం పత్రిక ముందుందని ఇలాగే కొనసాగాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి పాత్రికేయు లు తరుణం విలేకరి పి.ఎస్ .శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తన్న పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం

**జిల్లాలో 1,88,272 మందికి రూ.3000కు పింఛన్ల పెంపు**
**జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**
**సంక్షేమ పాలనలో నూతన వరవడి సృష్టించిన ముఖ్యమంత్రి జగన్**
**మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష**



అన్నమయ్య జనవరి 3 (తరణం బ్యూరో)పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. బుధవారం కాకినాడ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1 నుంచి పెంచిన పెన్షన్ల లబ్ధిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వర్చువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలోని 3210 మందికి కొత్తగా పింఛన్లు, 1,88,272 మందికి రూ.2750 నుండి రూ.3000 పెంపుదలతో మొత్తంగా 2,26,790 మందికి రూ 67.31 కోట్ల లబ్ధి చేకూరింది.రాయచోటి కలెక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోంది. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా పథకాలను ప్రజల ముంగిటికే అందిస్తోంది. ఎక్కడ లంచాలు, సిఫారసులకు తావు లేకుండా అర్హత ప్రామాణికంగా పథకాలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారాన్ని అందుకొని అభివృద్ధిలోకి రావాలి. అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులకు ఇకపై ప్రతినెల రూ.2,750 నుంచి రూ.3వేల చొప్పున పెంచిన పెన్షన్ల లబ్ధిని అందజేయడం జరుగుతుంది. జనవరి మాసంలో కొత్తగా 3210 మందికి పంచన తలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జేసి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలనలో ముఖ్యమంత్రి జగన్ నూతన వరవడి సృష్టించారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పింఛన్లను క్రమంగా రూ. 3000 వరకు పెంచి అవాతాతలు, అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములకు ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన తెల్లవారక ముందే లబ్ధిదారులకు పెన్షన్ అందుతోంది. అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూతతో మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రజల గడప వద్దకే సచివాలయం వాలంటీర్లు ప్రభుత్వ సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.నంతరం వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధి రూ. 67.31 కోట్ల మెగా చెక్కును జేసి, మున్సిపల్ చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, పింఛన్ల ఏపిడి గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.సూర్యోదయానికి ముందస్తు పింఛను అందుతుంది పేద ప్రజల పట్ల ప్రేమ, దయ, ఆప్యాయత కలిగిన ప్రభుత్వం ఇది. సూర్యోదయానికి ముందే మాకు పింఛను అందుతోంది. ముఖ్యమంత్రి పరిపాలన దక్షతకు ఇది నిదర్శనం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారు. చెప్పిన మాట ప్రకారం ఈ నెల నుంచి రూ. 2750 నుంచి రూ.3వేలకు ప్రభుత్వం పింఛను పెంచింది. పేద ప్రజల పక్షాన నిలబడుతున్న ముఖ్యమంత్రికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.ం బాలకృష్ణ, మంగళ వీధి, రాయచోటిఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మహానుభావుడుపాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వైయస్సార్ పెన్షన్ కానుక కింద మూడు వేలకు పెంచిన పింఛన్ అందజేయడం సంతోషకరం. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మహానుభావుడు మా జగన్. బటన్ నొక్కి వేల కోట్ల రూపాయలను మా ఖాతాలలో జమ చేస్తున్నాడు. ఎక్కడా లంచాలకు, సిఫారసులకు తావులేదు. గతంలో పెన్షన్ తీసుకోవాలంటే కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ప్రతి నెల ఒకటవ తేదీన... అది ఆదివారమైన మరే ఇతర సెలవు రోజు అయిన కూడా సూర్యోదయంతోనే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందజేస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి పదికాలాలు చల్లగా ఉండాలి.ఎం లక్ష్మీదేవి, బోస్ నగర్, రాయచోటి అర్హత ప్రామాణికంగా పింఛను మంజూరువికలాంగుల కోటాలో జనవరి నెల నుంచి కొత్తగా నాకు పింఛను మంజూరు అయ్యింది. పింఛను నిమిత్తం సచివాలయంలో నేను దరఖాస్తు చేసుకోగానే... ఇలాంటి సిఫారసులు లేకుండానే అర్హత ప్రామాణికంగా నాకు పింఛను మంజూరు అయ్యింది. మావంటి దివ్యాంగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పారదర్శకంగా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు.లికే లక్ష్మీనారాయణ, కొత్తపేట,

# న్యాయ విజ్ఞాన సదస్సు





కడప, జనవరి 3 (తరణం ప్రతినిధి ) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి - ఎస్ బాబా ఫక్రుద్దీన్ పురుషుల కేంద్రకారాగారము, మహిళ కేంద్ర కారాగారము మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త వహించాలి అని అన్నారు. భోజనం సదుపాయాలు పరిశీలించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి



ఒంటిమిట్ట జనవరి 03 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం పాఠశాలలో బుధవారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, ఇంగ్లీషు మరియు హిందీ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు పాఠశాల హెచ్ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుతం మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్ల వివరాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లోనూ పోలింగ్ కు అవసరమైన వసతులను ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందని అన్నారు. ఉపాధ్యాయుల తప్పనిసరిగా టీచింగ్ డైరీ, లెసన్ ప్లాను, విద్యార్థుల వర్కు పుస్తకాలను నమోదు చేసుకుని ఉండేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ ప్రతి పాఠశాలలోనూ డిస్ప్లే చేయాలన్నారు. మధ్యాహ్న భోజనము టేస్టింగ్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు తప్పనిసరిగా ఇన్స్ట్రక్షన్లు ఉంటాయని, ప్రతి ఒక్కరు దానికి అనుగుణంగా రికార్డులను పూర్తి చేసుకోవాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాలలో సెల్ ఫోన్ వినియోగించరాదని, విద్యార్థుల విద్యా బోధనపైనే శ్రద్ధ వినియోగించాలని సూచించారు. పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని, టాయిలెట్ మెయింటనెన్స్ సరిగా చూడాలని, ఆయాలకు ఎప్పటికప్పుడు తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. అన్ని వసతులు విద్యార్థులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ఆ దిశగా అందరూ అడుగులు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియల పైన ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలనుపట్టించుకోకపోవడం దురదృష్టకరం

**తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం**



అన్నమయ్య జనవరి 3 (తరణం బ్యూరో) రాష్ట్ర వ్యాప్తంగా గత 23రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు నిరసనలు,చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరం అని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు అభ్యర్థిసుగవాసి బాల సుబ్రమణ్యం పేర్కొన్నారు . బుధవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దురదృష్టమన్నారు. రానన్నది టిడిపి ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగానే అంగన్వాడీలకు నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా న్యాయం చేస్తాడని ఆ నమ్మకం మాకు ఉందని సుగవాసి బాల సుబ్రహ్మణ్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బి సి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయిపూలే 193వ జయంతి

**-కార్యక్రమంలో మహిళా మణులకు ఘనంగాసన్మానం.**



కడప, చిన్న చౌక్, జనవరి-03-(తరణం విలేఖరి)-బి సి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పాతరిమ్స్ లోని బీసీ సంక్షేమసంఘం కార్యాలయంలో మహిళాఅధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ ఆధ్వర్యంలో పూలేచిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావచ్చిన లెక్చరర్ నీలవేణి, ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి, లక్ష్మీదేవిలు మాట్లాడుతూ భారతదేశ తొలి ఉపాధ్యాయురాలుగా చరిత్రకెక్కిన మహిళా మణిదీపం సావిత్రిబాయి పూలే అన్నారు. అనాధ ఆశృశీత బాలికలకు చదువుచెప్పుటకు ఎవరూ ముందుకురాని పరిస్థితులలో తనభర్త స్థాపించిన బాలికల పాఠశాలలో అనివార్య పరిస్థితులలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి, ఆధునిక భారత తొలి ఉపాధ్యాయురాలుగా చరిత్రకెక్కిన మహిళా మణిదీపం సావిత్రిబాయి పూలే అన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, అవమానాలు భరించి బాలికలను విద్యావంతులు చేయాలనే ఆమెఆశయం మహిళా మణులకు ఆదర్శమన్నారు. చట్టసభలలో స్త్రీలకు కేటాయించిన 23% రిజర్వేషన్లలో బీసీ మహిళలకు వారి దామాషాప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళాభివృద్ధికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను కేటాయించి, విద్య, ఉద్యోగాలలో బీసీ మహిళలకు ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగావచ్చిన నీలవేణి, మల్లేశ్వరి, లక్ష్మీదేవిలను మహిళలు పూలమాలలతో, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం జిల్లాఅధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, సీనియర్ బీసీ నాయకులు కళ్యాణ్ సుధాకర్ మునిరత్నం గౌడ్, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్ మొదలగువారు పాల్గొన్నారు.

# జగన్మాతకు చీర సారేతో వస్తున్న రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం మహిళలు



బ్రహ్మంగారి మఠం, జనవరి 03(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని జగన్మాత శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరీ మహాదేవి ఆరాధన మహోత్సవం సందర్భంగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం తరఫు నుంచి మహిళలు అమ్మవారికి సారే, చీరే, పసుపు, కుంకుమ అన్ని జిల్లాల మహిళలతో కలిసి అందిస్తామని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పావలూరి హనుమంతరావు తెలిపారు. ఈశ్వరీ దేవి మఠం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు సంఘం తరఫున ఎల్లవేళలా అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది.

04.01_Thur-Tharanam 1-8.qxd 1/3/2024 7:45 PM Page 8



# స్థానిక సమస్యలకు.. మండల స్థాయిలోనే పరిష్కారం

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**
**-దువ్వూరు ఎంపిడివో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమం**
**-జేసీ గణేష్ కుమార్, ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాలు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు హాజరు**




కడప, జనవరి 3 (తరణం బ్యూరో) : గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. బుధవారం దువ్వూరు ఎంపిడివో కార్యాలయంలో.. మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జేసీ గణేష్ కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు.. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించగా.. కార్యక్రమానికి గౌరవ అతిధులుగా మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందన్నాను.ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హతలు

ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేరువ కృష్ణయ్య, ఎంపీపీ జయచంద్రా రెడ్డి, పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరిన "దాడి"కుటుంబ సభ్యులు



(అనకాపల్లి.జనవరి03, తరణం ప్రతినిధి)మంగళగిరిలో మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాజీ మంత్రి వర్యులు దాడి వీరభద్రరావు,యువ నాయకులు దాడి రత్నాకర్,దాడి జయవీర్ టీడీపీ లోకి చేరారు.ఈ సందర్భంగా వారిని కండువా వేసి పార్టీలోకి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు.

# వైఎస్ఆర్ జిల్లాలో పెన్షన్ దారుల పరవశం

**-పెంచిన రూ.3000ల వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**
**-జిల్లాలో 2,68,357 మంది లబ్దిదారులకు ఈ జనవరి నెలకు గాను రూ. 79.42 కోట్ల మొత్తం మంజూరు**
**-పెరిగిన పింఛన్ తో మురిసిపోతున్న అవ్వతాతలు, ఇతర పెన్షన్ దారులు**






కడప, జనవరి 3( తరణం బ్యూరో) : అన్ని వర్గాల ప్రజలను గుర్తించే.. రాష్ట్రహాప్రభుత్వం.. అవ్వాతాతలకు కూడా.. ఈ సారి నూతన సంవత్సర కానుకను అందించడం ఆనందదాయక విషయం అని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కాకినాడ బహిరంగ సభ నుండి.. పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని లబ్ధిదారులకు నేరుగా.. అందజేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విసి ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక విసి హాలు నుండి డిఆర్వో గంగాధర గౌడ్, డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, అధికారులు హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. జిల్లాకు చెందిన 2,68,357 మంది లబ్ధిదారులకు మంజూరైన.. వైఎస్ఆర్ పెన్షన్ కానుక లబ్ది మొత్తం రూ.79,42,42,000,00 ల మెగా చెక్కును డిఆర్వో గంగాధర గౌడ్, డీఆర్డీఏ పీడి పెద్దిరాజులు.. లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం వివరాలకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు.ఈ సందర్బంగా.. డిఆర్వో మాట్లాడుతూ... వైఎస్ఆర్ పెన్షన్ కనుక ద్వారా.. రూ.3,000 లు అందుకునే.. వివిధ రకాల పెన్షన్ దారులందరితో పాటు.. ప్రత్యేకంగా అవ్వాతాతలందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మీ పింఛను – మీ గడప వద్దకే పథకం అమలు తీరుపై.. ఇప్పటికే జిల్లాలోని లక్షలాది మంది లబ్ధిదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి నెలా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, చర్మకారులు, నేతన్నలకు అందజేసే పింఛను మొత్తాన్ని క్రమక్రమంగా రూ.3000ల వరకు పెంచుతామని ఇచ్చిన హామీని.. రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చి ప్రజల్లో నిజమైన భరోసాను నింపిందన్నారు. ఈ క్రమంలో జనవరి నుంచి పెంచిన రూ. 3,000 పెన్షన్ను జిల్లాలో లబ్ధిదారులకు పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో పలు రకాల పింఛన్లు అందుకుంటున్న 2,68,357 మంది లబ్దిదారులకు ఈ జనవరి నెలకు గాను రూ. 79.42 కోట్లను అందజేయడం జరుగుతోందన్నారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జనవరి 2024 వరకు 1,17,510 మంది కొత్త పెన్షన్ దారులకు రూ.30.65 కోట్ల మేర మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో గ్రామ, వార్డు వాలంటీర్లు నెల మొదటి రోజే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, మెప్మా అధికారులు, సచివాలయ సిబ్బంది, బ్యాంకు అధికారులు, వృద్ధులు, పలువురు పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. పలువురు పెన్షన్ దారుల మనోభావాలు.ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మీ పింఛను – మీ గడప వద్దకే విధానం ద్వారా పెంచిన పెన్షన్ పట్ల.. లబ్దిదారులు 100 శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ సాయంతో.. సంతోషంగా

ఉన్నాం.వైఎస్ఆర్ పెన్షన్ కానుకతో.. మా కుటుంబం సంతోషంగా ఉంది. నాలుగే

ళ్ళుగా ప్రతీ సంవత్సరం ప్రారంభంలో పెంచిన పెంషన్ ను అందుకోవడం.. చాలా ఆనందంగా ఉంది. నాకు వృద్ధాప్య పెన్షన్ తో పాటు.. మా పిల్లల కుటుంబాలు కూడా లబ్ది పొందుతున్నాయి. ఏ చీకుచింత లేకుండా జీవిస్తున్నాం. జగనన్న ప్రభుత్వంలో.. సుభిక్షంగా ఉన్నాం. ఈ ప్రభుత్వమే కొనసాగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాం. గతంలో పెన్షన్ కోసం పడిగాపులు కాసేవాళ్ళం..ఈ జనవరి నుంచి రూ.3,000ల పెన్షన్ మొత్తాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తున్న జగన్ కు జీవితాంతం రుణపడి ఉంటాం. ఏ పనీ చేయలేని మాలాంటి వృద్ధులకు ఈ పింఛన్ ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో నెలనెలా పింఛన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూ.. పడిగాపులు కాసే వాళ్ళం. ఇప్పుడు ఇంటికే వచ్చి పెన్షన్ డబ్బులిస్తుంటే అంతకంటే ఏమి కావాలి సచివాలయ వాలంటీర్ల సేవలు భేష్ గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా.. ఇంటివద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారు. వార్డు, గ్రామ వాలంటీర్ల నియామకాలను ముఖ్యమంత్రి ఎందుకు చేపట్టారో ఇప్పుడు అర్థమవుతోంది. నవరత్నాల పథకాల కోసం.. ఇల్లిల్లూ తిరిగి అర్హులైన వారందరికీ న్యాయం చేశారు. పెన్షన్ మొత్తాన్ని ఏడాదికి రూ.250 చొప్పున పెంచి.. ప్రస్తుతం రూ.3000 పెంచి ముఖ్యమంత్రి తన హామీని పరిపూర్ణంగా నెరవేర్చారంటే గర్వించదగ్గ విషయం.ఈ ప్రభుత్వంలో మేం అదృష్టవంతులం తెల్లవారక మునుపే.. వాలంటీర్లు ఇంటికాడికే వచ్చి.. డబ్బులతో మా తలుపు తడుతుంటే.. నిజంగా మేము అదృష్టవంతులమని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ప్రజాసేవ.. అంతా ఇంతా కాదు. మా జగనన్న దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా ప్రజల బాగోగులను పట్టించుకున్న పాపాన పోలేదు. ఇచ్చిన మాట ప్రకారం.. రూ.3,000 పెన్షన్ ఇస్తున్నారంటే.. మాకు చాలా ఆనందంగా ఉంది.

# క్రీడల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలి

**అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు**





అన్నమయ్య జనవరి 3 (తరణం బ్యూరో) క్రీడల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు అన్నారు ఈ సందర్భంగా ఆయన అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లిలో నిర్వహించిన గాలివీటి రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పీ కృష్ణారావు హాజరు కావడం జరిగింది ఈ టోర్నమెంట్ కడప దయాగ్నోస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి మరియు కుటుంబ సభ్యులు ల ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చదువులతో పాటు ఆట పోటీలు కూడా ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు ఆటల్లో గెలుపొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆట పోటీలలో ఓటమి గెలుపు సహజమేనని ఎవరు ఓడిన తర్వాత వారిని కించపరచకుండా ఉండాలని అన్నారు అనంతరం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు గాలివీటి రామకృష్ణారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ప్రతి ఏడాది టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది అన్నారు ప్రతి ఏడాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్నామని కారణం సరిపోకపోవడంతో కాలేజీ కి సంబంధించిన మైదానం శుభ్రం చేసి అక్కడ క్రికెట్ టోర్నమెంట్ ఆడడానికి స్థలం ఎక్కువగా ఉండడంతో అక్కడ నిర్వహించామన్నారు ఈ ఆవరణానికి కాలేజీ ప్రిన్సిపల్ సహకారం ఉందన్నారు అనంతరం వీరనాగిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ కాలేజీకి సంబంధించిన ఆవరణం అన్నగారు కీర్తిశేషులు రామకృష్ణా రెడ్డి దాతగా నిలిచారన్నారు. క్రికెట్ ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రికెట్ అనంతరం ఎస్పీ కృష్ణారావు టోర్నమెంట్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్వరి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మధుసూదన్ రెడ్డి గాలివీటి ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు మరియు క్రీడాకారులు కాలేజీ సిబ్బంది వివేకానంద రెడ్డికి ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు రామకృష్ణారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంబేపల్లి హైస్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

**- ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ బ్రాహ్మణి**

రాయచోటి జనవరి 03 తరణం ప్రతినిధి బాలికలకు విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంబేపల్లి బ్రాంచ్ మేనేజర్ బ్రాహ్మణి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సంబేపల్లి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ మేనేజర్ బ్రాహ్మణి మాట్లాడుతూ ఆనాటి సమాజపు కట్టుబాట్లను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన ఘనత సావిత్రిబాయి పూలేదేనన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని ఆమె చెప్పిందన్నారు. సాంఘిక దురాచారాల నిర్మూలనలో ఆమె కృషి ఎనలేనిదన్నారు. కులాంతర వితంతు వివాహాలను జరిపించడమే కాకుండా వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేయడమే కాక అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేసిన ఘనత ఆమెదేనన్నారు .అనంతరం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయినిలుగా పనిచేస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉమాదేవి, హిందీ ఉపాధ్యాయిని సుజాత భాయి,




ప్రత్యేక విద్య ఉపాధ్యాయిని రాపూరి సుజాత లను పూలమాలలతో, దుశ్శాలువలతో బ్యాంకు మేనేజర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సైదాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని PWS చెరువు మరియు తిమ్మసముద్రం సంబందించిన చెరువులో చేపలు పెంచు టకు వేలం పాటలు తేది 05.01.2024 శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున పాట దారులు 10,000/- డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలి. పాట పూర్తి అయిన తరువాత పాట లో సగం చెల్లించాలి.

ఇట్లు : శశిఇంద్రాణి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతి, సైదాపురం


OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.